# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023

SIDDIPET

పేజీలు : 12
PAGES




చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

# చేర్యాలను డివిజన్ చేస్తం

- చేర్యాల చైతన్యవంతమైన ప్రాంతం
- ఈ ప్రాంతమంటే నాకెంతో ఇష్టం
- చేర్యాలలోనే హిందీ విశారద పాసైన
- ఇక్కడే హిందీ నేర్చుకుని బాగా మాట్లాడుతున్న

'చేర్యాల చైతన్యవంతమైన ప్రాంతం. ఈ ప్రాంతమంటే నాకెంతో ఇష్టం. నేను చేర్యాలలోనే హిందీ భాష నేర్చుకున్నా. ఇక్కడ నాకు దోస్తులున్నరు.. బంధువులున్నరు. ఉద్యమ సమయంలో బచ్చన్నపేటకు వస్తే నీళ్లు లేక ఎండిన చెరువును చూస్తే బాధేసింది. ఇప్పుడు ఇక్కడి చెరువుల్లో నిండుగా నీళ్లు, పచ్చని పంటలను చూస్తే సంతోషంగా ఉంది. మా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎందుకో రందిపడుతుండు. పొన్నాల లక్ష్మయ్య దీవెన.. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆశీర్వాదం.. ఇంతపెద్ద సభను చూసిన తర్వాత పల్లా గెలుపు ఖాయమైంది.'

– చేర్యాల సభలో సీఎం కేసీఆర్

## చేర్యాలకు వస్తే సొంతూరు వచ్చినట్లుంది

- చేర్యాల, బచ్చన్నపేట, మద్దూరు, లద్నూర్ గ్రామాలతో తనకు అనుబంధం
- ఈ ప్రాంతంలో దోస్తులు, బంధువులు ఉన్నరు
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



## గెలిచిన నెలరోజుల్లోనే హామీని నెరవేరుస్తాం

- ఉద్యమ సమయంలో బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్చిన
- బచ్చన్నపేట చెరువులో చారెడు నీళ్లు లేకుండే..
- నేడు చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయి
- మన నెత్తి మీదనే మల్లన్నసాగర్ ఉంది..
- రంగనాయకసాగర్ నుంచి ధూళిమిట్టకు నీళ్లొస్తున్నాయి..
- ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో చర్చపెట్టండి
- యాదన్న గౌరవించి సపోర్టు చేసిండు.. యాదన్నకు, పొన్నాలకు ధన్యవాదాలు
- మా రాజేశ్వర్‌రెడ్డి ఎందుకో రందిపడుతుండు
- ఇవాళ మనస్సుకు చాలా తృప్తిగా ఉంది..
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు


లోపలి పేజీల్లో..


చేర్యాలలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ' విజయవంతమైంది. కనీవినీ ఎరుగని రీతిలో సభకు జనం పోటెత్తారు. భారీగా వచ్చిన జనాన్ని ఉద్దేశించి సీఎం కేసీఆర్ 42 నిమిషాల పాటు మాట్లాడి ఈ ప్రాంత ప్రజలకు భరోసా కల్పించారు. చేర్యాల కాడ ఒక సభ పెడితే సాలు సార్ అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనను ఇక్కడికి రప్పించారని, తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత జనం మధ్యన నిలబెట్టి ఈ కళాశాల, ఆ కళాశాల కావాలని అడుగుతున్నాడని చెప్పారు. ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తపన పడే ఇట్లాంటి మంచి నాయకుడు ఉండాలె అంటూ పల్లాపై సీఎం ప్రశంసల జల్లు కురిపించారు. రెవెన్యూ డివిజన్ కావాలని మీరంతా కోరుతున్నారని, దానికోసం రంది పడుతున్నారని తెలిసిందని, పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే నెల రోజుల్లోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో మరిన్ని కళాశాలలు కూడా వస్తయ్ అని భరోసా ఇచ్చారు.

– సిద్దిపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



చేర్యాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేషజనం

# ప్రభంజనం


4


- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఘన స్వాగతం
- జనసంద్రంగా మారిన చేర్యాల
- మండుటెండను సైతం లెక్కచేయని జనం
- చేర్యాల చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సభ సక్సెస్
- కళాకారుల ఆట పాటలకు చిందేసిన యువత
- నలువైపులా కిక్కిరిసిన రహదారులు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపిన సీఎం సభ

## చేర్యాలలో గులాబీ గుబాళింపు

చేర్యాలలో శనివారం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ' విజయవంతమైంది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండింది. పుట్టల నుంచి ఉసిళ్లు బయటకు వచ్చినట్లు.. మేడారం సమ్మక్క జాతరకు పోయినట్లు జనమంతా గులాబీ జెండాలను చేతిలో పట్టుకొని తండోపతండాలుగా తరలి వచ్చి సందడి చేశారు. సభ మధ్యాహ్నం మూడు గంటలకు ఉండగా ప్రజలు భారీగా తరలిరావడంతో సభా ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. పట్టణంలోని రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో ప్రజలు చప్పట్లు, ఈలలతో మద్దతు పలికారు. సభకు వచ్చినవారందరికీ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించారు. కళాకారులు ఏపూరి సోమన్న, దరువు ఎల్లన్న ఆటపాటలతో అలరించారు.

– చేర్యాల/మద్దూరు(ధూళిమిట్ట)/ కొమురవెల్లి, నవంబర్ 18


4


# సీఎం కేసీఆర్ వెంటే జనగామ జనం

- నాటినుంచి సీఎం కేసీఆర్ వెంటే ఈ ప్రాంతం
- ఆధ్యాత్మిక కేంద్రంగా కొమురవెల్లి మల్లన్న క్షేత్రం
- చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హామీతో ప్రజల్లో సంతోషం
- వీరబైరాన్‌పల్లిలో అమరుల సంస్మరణ కేంద్రం ఏర్పాటు చేస్తాం..
- కాంగ్రెస్ అభ్యర్థిని చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది..
- కాంగ్రెస్ లేఖతో ఆగిన పంట నష్ట పరిహారం, పంట రుణమాఫీ
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఈ ప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేయాలని సీఎంకు విజ్ఞప్తి



చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్